కస్టడీకి రాధాకిషన్‌రావు

నాంపల్లి కోర్టులు, జూలై 16 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును మరో కేసులో రెండురోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ 17వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తనను కిడ్నాప్ చేసి, నిర్బంధించి, బెదిరింపులకు గురిచేసి షేర్లు బదలాయించుకున్నారని ఆరోపిస్తూ చెన్నుపాటి వేణుగోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావుతో పాటు మరో ఎనిమిది మందిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టు అనుమతి మేరకు చంచల్‌గూడ జైలులో ఉన్న నిందితుడిని పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. వేణుగోపాల్‌కు చెందిన క్రియా ఆరోగ్య సంస్థ షేర్లను బదలాయించుకున్నారని, రూ.100 కోట్ల విలువైన కంపెనీని చంద్రశేఖర్ అనే వ్యక్తికి అప్పగించాలని రాధాకిషన్‌రావు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐ మల్లికార్జునపై ఆరోపణలున్నాయి. రాధాకిషన్‌రావును మిగిలిన ఎనిమిది మంది నిందితుల ఆచూకీ గురించి, ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల గురించి విచారించే అవకాశాలున్నాయి.

పెండింగ్‌లో బెయిల్ పిటిషన్..

రాధాకిషన్‌రావును పోలీసు కస్టడీకి అప్పగించడంతో ఆయన బెయిల్ పిటిషన్ పెండింగ్‌లో పడింది. కస్టడీ పూర్తయిన తర్వాత బెయిల్ పిటిషన్‌పై వాదనలు కొనసాగనున్నాయి. బెయిల్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను కోర్టు ఆదేశించింది. ఈ కేసుతో పాటు ఫోన్ల ట్యాపింగ్ కేసులో సైతం బెయిల్ మంజూరైతేనే ఆయన జైలు నుంచి విడుదల అవుతాడు.

విద్యుత్ రంగ ప్రైవేటీకరణను విరమించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (1535) నాయకులు

వెంగళరావునగర్, జూలై 16: విద్యుత్ కార్మికుల పొట్టగొట్టే ప్రైవేటీకరణ ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని, ఈ శాఖను ప్రైవేటు పరం చేస్తే వేలాది మంది కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్(1535) నాయకులు తెలిపారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో పలువురు రాష్ట్ర నాయకులు తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశారు. విద్యుత్ రంగంలో దాదాపు 29 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు, వివిధ కార్యాలయాల్లో సబ్‌స్టేషన్ ఆపరేటర్లు, పోల్ టు పోల్ కార్మికులు, ఫీల్డ్ వర్కర్లు, స్వీపర్లు, సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం కొంత మంది ఆర్టిజన్లను రెగ్యులరైజ్ చేసి, వారికి రెండు రూల్స్ పెట్టిందని, ఉద్యోగులను విడదీసే విధంగా ఉన్న రెండు విధానాలను తొలగించి ఒకటిగా మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. మీటర్ రీడర్స్, స్టోర్ కీపర్లను సైతం రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈపీఎఫ్, జీపీఎఫ్‌ను 1999 ఏడాది వరకు ఇచ్చి నిలిపివేశారని తెలిపారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రమోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, కోశాధికారి కె.లింగం, స్టేట్ మీటర్ రీడర్స్ కోశాధికారి ఎ.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ రాజు, వసంత తదితర యూనియన్ నేతలు పాల్గొన్నారు.

నేడు సిటీలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, జూలై 16(నమస్తే తెలంగాణ): మొహర్రం సందర్భంగా బుధవారం నిర్వహించే బీబీ కా ఆలం ఊరేగింపు నేపథ్యంలో పాతబస్తీలో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, ఈ సందర్భంగా ఆయా రూట్లలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆర్టీసీ బస్సులను ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు రంగమహల్, అఫ్జల్‌గంజ్ వైపు నుంచి ఎంట్రీ, ఎగ్జిట్ ఉంటుందని, కాలికబర్, మిరాలం మండి రూట్లలో ఊరేగింపు చేరుకునే వరకు అనుమతి ఉంటుందన్నారు. సికింద్రాబాద్ ప్రాంతంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు హైదరాబాద్‌లోకి ట్యాంక్‌బండ్ నుంచి కర్బాల మైదాన్ మీదుగా వెళ్లే వాహనాలను చిల్డ్రన్స్ పార్క్ నుంచి కవాడిగూడ, బైబిల్ హౌస్, ఆర్పీ రోడ్డు వైపు మళ్లిస్తారు. అలాగే, ఆర్పీ రోడ్డు నుంచి కర్బాల మైదాన్ మీదుగా వెళ్లే వాహనాలను బైబిల్ హౌస్ వద్ద కవాడిగూడ ఎక్స్ రోడ్స్, డీబీఆర్ మిల్స్ టీ జంక్షన్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఎంజీ రోడ్డులో సెంట్రల్ టెలిగ్రాఫ్ ఐలాండ్, రాణిగంజ్ రూట్‌లో వన్ వే ఉంటుంది. రాణిగంజ్, మినిస్టర్ రోడ్డులో పరిస్థితులను బట్టి ట్రాఫిక్‌ను మళ్లిస్తామని అదనపు సీపీ వివరించారు.

ట్రేడింగ్ పేరుతో మోసాలు

● నగరవాసికి రూ.1.23 కోట్లు టోకరా ● నిందితుల్లో ఒకరి అరెస్టు

సిటీబ్యూరో, జూలై 16 (నమస్తే తెలంగాణ): నగరానికి చెందిన ఒక వ్యాపారిని ట్రేడింగ్ పేరుతో రూ.1.23 కోట్లు మోసం చేసిన సైబర్ గ్యాంగ్‌కు చెందిన ఒక నిందితుడిని సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నగరానికి చెందిన వికాస్ అగర్వాల్ నంబర్‌ను వాట్సాప్‌లో అలైంజ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ ఇండియా క్లబ్ 449 పేరున్న గ్రూప్‌లో యాడ్ చేశారు. తాము ట్రేడింగ్‌లో నిపుణులమని, రూ.5లక్షలు డిపాజిట్ చేస్తే 50శాతం లాభాలొస్తాయంటూ నమ్మించి.. మొదట కొన్ని లాభాలు చూపించి నమ్మకం వచ్చేట్లు చేశారు. ఈ విధంగా దఫదఫలుగా రూ. 1,23,14,500 బాధితుడు డిపాజిట్ చేస్తూ వెళ్లారు. నిందితులు వివిధ కారణాలు చెబుతూ ఆ డబ్బును కాజేశారు. బాధితుడిచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు రాజస్థాన్‌కు చెందిన టైర్ల వ్యాపారి యాష్ దుబేను అరెస్ట్ చేశారు. యాష్ దుబే, మెహిత్ గేట్, ఆదిత్య దయాల్ సైబర్ నేరగాళ్లకు కరెంట్ బ్యాంకు ఖాతాలు అందిస్తూ.. ఆ ఖాతాలను నిర్వహిస్తున్నారు. నిందితులపై దేశ వ్యాప్తంగా 69 కేసులు ఉన్నాయని ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు తెలిపారు. మిగతా నిందితులిద్దరూ పరారీలో ఉన్నారు. అరెస్టయిన నిందితుడి నుంచి మూడు చెక్ బుక్‌లు, నాలుగు డెబిట్ కార్డులు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత వెల్లడించారు.

సాఫ్ట్‌వేర్ ఆఫీస్‌లో ల్యాప్‌టాప్‌ల చోరీ

వెంగళరావునగర్, జూలై 16 :సాఫ్ట్‌వేర్ ఆఫీస్‌లో ల్యాప్‌టాప్‌లు చోరీకి గురయ్యాయి. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడకు చెందిన పి.రాజశేఖర్ రెండేండ్లుగా పొసినా టెక్నాలజీస్ అనే స్టార్టప్ కంపెనీని నిర్వహిస్తున్నాడు. గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆ బిల్డింగ్‌లోకి చొరబడి 3వ అంతస్తుపైకి వెళ్లాడు. అక్కడి వారు ప్రశ్నించగా.. తాను మూగ వాడినంటూ చేతి పై రాసి చూపించాడు. అక్కడున్న వారు అతడిని బయటకు పంపగా.. రెండో అంతస్తుకు దిగాడు. రెండు అంతస్తులో తలుపులు తీసి ఉన్న ఫ్లాట్లపై గురి పెట్టిన నిందితుడు.. తలుపులకు సమీపంలో టేబుల్‌పై ఉన్న రెండు ల్యాప్‌టాప్‌లను అపహరించి పరారయ్యాడు. దుండగుడి వయస్సు 25 నుంచి 30 ఏండ్లు ఉంటాయంటూ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

గంజాయి చాక్లెట్లు స్వాధీనం.. మహిళ అరెస్ట్

జగద్గిరిగుట్ట, జూలై 16: గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న ఓ మహిళను ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గాజులరామారం డివిజన్ లెనిన్‌నగర్‌లో సునీతాదేవి గోస్వామి (40) కిరాణా దుకాణం నిర్వహిస్తున్నది. కొంత కాలంగా గంజాయి కలిపిన చాక్లెట్లు విక్రయిస్తున్నది. ఆమెపై నిఘా ఉంచిన బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు మంగళవారం దాడి చేశారు. సునీతా దేవిని అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుంచి 9.5 కేజీల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జగద్గిరిగుట్ట పోలీసులకు అప్పగించారు.

డ్రగ్స్ కేసులో ఐదుగురి రిమాండ్

మణికొండ, జూలై 16: డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ పోలీసు బృందానికి అందిన పక్కా సమాచారంతో నిఘా పెట్టిన పోలీసులు డ్రగ్స్ ముఠా సభ్యులను సోమవారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా, మంగళవారం వారిని కోర్టుకు తరలించారు. నిందితుల్లో ఇద్దరు నైజీరియన్లు, మరో ముగ్గురు ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారని ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి 199 గ్రాముల కొకైన్, రెండు పాస్‌పోర్టులు, రెండు బైకులు, పది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఇద్దరు ఆటో డ్రైవర్లు అరెస్ట్..

సిటీబ్యూరో: గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు ఆటో డ్రైవర్లను సౌత్ వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 12 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాలాపత్థర్‌కు చెందిన అబ్దుల్ ఖలీల్, ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ అర్షద్ ఆటో డ్రైవర్లు. అర్షద్‌కు అల్లుడైన రౌడీషీటర్ మిస్కన్ ఖాన్ వద్ద గంజాయి కొనుగోలు చేసి, దానిని విక్రయించేందుకు యాక్టివా వాహనంపై వెళ్తుండగా.. ఆసిఫ్‌నగర్ పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు.

జీరో బిల్లు రావడం లేదంటే..

సీఎంను కలువమంటున్నరు


ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో నిరసన తెలియజేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

ఉప్పల్, జూలై 16: ప్రజాపాలన దరఖాస్తులు చేసిన మాకు అధికారుల తప్పిదం వలన జీరో బిల్లు రావడంలేదని ఉప్పల్ కుర్మనగర్‌కు చెందిన నల్లమాసు వెంకటేశం, సౌజన్య దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో రేషన్ కార్డు నంబర్‌ను మేము కరెక్టుగానే రాసినప్పటికి ఇతర వ్యక్తుల రేషన్ కార్డును ఎంటర్ చేశారని, దీనితో రేషన్‌కార్డు మీద కాదంటూ తిరస్కరించారని తెలిపారు. ఈ మేరకు జీరో కరెంటు బిల్లు రావడంలేదని, అధికారులకు తెలియజేసినా సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో సంప్రదిస్తే మాకు ఎడిట్ ఆప్షన్ లేదని, మేము ఏం చేయలేమని చెబుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. మా దగ్గర ఏం లేదు.. సీఎం రేవంత్‌రెడ్డి వద్దకు వెళ్లాలని చెబుతున్నారని వాపోయారు. అధికారులు చేసిన తప్పిదానికి మాకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

'బ్యాంకింగ్ రంగంలో రాణించాలి'

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 16: ఓయూ ఎంబీఏ, టెక్నాలజీ మేనేజ్‌మెంట్‌లో చదువుతున్న 17 మంది విద్యార్థులకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకింగ్ రంగంలో మేనేజర్ స్థాయి ఉద్యోగాలు రావడం గర్వించదగిన విషయమని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం హెచ్‌డీఎఫ్‌సీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆరుగురు మేనేజర్లు పాల్గొని 17 మందికి ఓయూ పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను లక్ష్మీనారాయణ అభినందించారు. ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపాల్, సీనియర్ ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడుతూ.. తమ కాలేజీలో 4వ సెమిస్టర్ చదువుతున్న 120 మందికి గాను 109 మంది విద్యార్థులకు వివిధ పేరున్న కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని, ఈ నెలాఖరు కల్లా మరో 10 కంపెనీలు రాబోతున్నాయని, 100 శాతం ప్లేస్‌మెంట్లు పూర్తవుతాయని ఆయన ధీమావ్యక్తం చేశారు. రిటన్ టెస్ట్, ఇంటర్వ్యూల వడబోతల తర్వాత ఉద్యోగాలు దక్కించుకున్నారని, ఇది చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటు డీన్ ప్రొఫెసర్ వెంకటయ్య, హెచ్‌ఓడీ ప్రొఫెసర్ సుధా, చైర్మన్ స్మిత, ప్లేస్మెంట్ ఆఫీసర్ జహంగీర్, డాక్టర్ విద్యాసాగర్ రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు నియామక పత్రాలను అందిస్తున్న ప్రొ. లక్ష్మీనారాయణ

ఆప్తులు దూరమయ్యారని బాలుడు..

వెంగళరావునగర్, జూలై 16 : పసితనంలోనే కన్నతల్లి.. గారాబంగా పెంచిన తాత ఇటీవల చనిపోవడంతో మనోవేదనకు గురైన బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్ డివిజన్ అమర్ పాయింట్ గల్లీలో నివాసముండే (బబ్బి) అక్షిత్ (16) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం 6.30 గంటల సమయంలో కాలేజీ నుంచి ఇంటికి చేరుకున్న బాలుడు గంటసేపు కుటుంబ సభ్యులతో గడిపి తన గదిలోకి వెళ్లి చున్నీతో ఉరివేసుకున్నాడు. ఇది గమనించిన అతడి సోదరి కుటుంబ సభ్యుల సహకారంతో తలుపులు పగులగొట్టి చూడగా.. అప్పటికే చనిపోయి ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

ఇన్సూరెన్స్ పేరుతో మోసాలు

రాజస్థాన్‌కు చెందిన సైబర్ నేరగాడి అరెస్ట్

సిటీబ్యూరో, జూలై 16 (నమస్తే తెలంగాణ): ఇన్సూరెన్స్ పాలసీల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లకు చెందిన గ్యాంగ్‌లో ఒకరిని సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ కవిత కథనం ప్రకారం.. నగరానికి చెందిన రిటైర్డు ఉద్యోగి శబున్నమ్ బక్షి సైబర్ నేరగాళ్లకు చిక్కాడు. నేరగాళ్లు బాధితుడికి ఫోన్‌కాల్ చేసి.. తాము పంజాబ్ నేషనల్ బ్యాంకు, మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్, భారతీ యాక్స జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి మాట్లాడుతున్నామని నమ్మించి, పాలసీలు ప్రీ మెచ్యూరిటీ చేయిస్తున్నామని, అందుకు వివిధ రకాల పన్నులు చెల్లించాలని చెబుతూ రూ. 45,78,760 వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. బాధితుడిచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా బాధితుడు డబ్బు డిపాజిట్ చేసిన బ్యాంకు ఖాతాల ఆధారంగా నిందితుడు రాజస్థాన్‌కు చెందిన తరుణ్ సచ్‌దేవ్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు. సచ్‌దేవ్ ఢిల్లీకి చెందిన సత్పాల్‌సింగ్, అభిషేక్‌తో కలిసి ఇన్సూరెన్స్ పేరుతో మోసాలు చేస్తున్నారు. ఇందుకు నకిలీ పత్రాలతో బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేస్తున్నారు. సచ్‌దేవ్ అరెస్ట్ కాగా.. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుడి నుంచి ఒక చెక్ బుక్, రెండు పాస్‌బుక్‌లు, మొబైల్, ఆధార్ కార్డును స్వాధీనం చేసుకున్నారు.

ఎస్ఐ, కానిస్టేబుళ్ల సస్పెన్షన్

కార్వాన్, జూలై 16: వ్యాపారిని బెదిరించిన కేసులో టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక ఎస్‌ఐతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలిలా ఉన్నాయి.. ఈ నెల 4న సుల్తాన్‌బజార్‌కు చెందిన ఔషధ వ్యాపారిపై ఎలాంటి ఫిర్యాదు, కారణాలు లేకుండానే ఎస్‌ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు కలిసి అతడిని ఇంట్లో నుంచి బలవంతంగా తీసుకుపోయారని కుటుంబసభ్యులు సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై చేపట్టిన పోలీస్ ఉన్నతాధికారుల విచారణలో సంబంధిత ఎస్‌ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు ఫిర్యాదు లేనప్పటికీ వ్యాపారిని బలవంతంగా తీసుకెళ్లినట్లు తేలింది. దీంతో ఎస్‌ఐ, కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

యూ ట్యూబర్‌ను కస్టడీకి ఇవ్వండి

నాంపల్లి కోర్టులు, జూలై 16 (నమస్తే తెలంగాణ): తండ్రి, కూతురు ఆడుకుంటున్న వీడియోపై అసభ్యకరమైన కామెంట్లు పోస్టు చేసిన యూ ట్యూబర్ ప్రణీత్ హన్మంతును 3 రోజుల కస్టడీకి కోరుతూ 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట సైబర్ క్రైం అధికారులు మంగళవారం కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేశారు. డల్లాస్ నాగేశ్వర్‌రావు, బుర్రా యువరాజ్, సాయి ఆదినారాయణ పరారీ ఉండటంతో వారి ఆచూకీ వివరాలను సేకరించాల్సి ఉన్నదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ' డార్క్ కామెడీ ' పేరుతో తండ్రి– కూతురు వీడియోపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సినీ హీరోలు సాయిధరమ్ తేజ్, మంచు మనోజ్, విశ్వక్‌సేన్, కార్తికేయ, సుధీర్‌బాబు స్పందిస్తూ.. మెసేజ్‌ల ద్వారా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్నారిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు పోస్టు చేయడం వెనుక ఉన్న అంతర్యాన్ని, సంబంధిత మెసేజ్, ఫొటోల వివరాలను సేకరించనున్నారు. నిందితుడిపై 67– బీ ఐటీ యాక్టు, పోక్సో యాక్టుతో పాటు 79, 294 బీఎన్‌ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి తనయుడిగా 'ప్రణీత్ యూ ట్యూబ్ కంటెంట్ క్రియేటర్లలో ' ప్రముఖుడు. రోస్ట్ వీడియోలు చేస్తూ లక్ష మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. నిందితుడి సోదరుడు అజయ్ హన్మంతు స్టైలిష్ టిప్స్‌తో పాపులర్ చానల్ 'ఏ జూడ్ ' నడిపిస్తున్నాడని పోలీసులు తెలిపారు.

రాజేంద్రనగర్‌లో చైన్ స్నాచింగ్..

బండ్లగూడ,జూలై16: బస్టాపులో నిలబడి ఉన్న మహిళ మెడలో నుంచి దుండగుడు 3 తులాల బంగారు గొలుసును తెంచుకెళ్లాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళవారం రాత్రి బుద్వేల్ ఫిల్టర్ బెడ్ బస్టాపులో నిలబడి మహిళ ఉన్నది. ఆమె మెడలోని చైన్‌ను దుండగుడు లాగాడు. దీంతో ఆమె కిందపడిపోయింది. ఆమెను అలాగే రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి.. గొలుసు తెంచుకొని వెళ్లిపోయాడు. ఈ మేరకు బాధితురాలు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నర్స్‌గా పనిచేస్తున్నది. గతంలో కూడా ఇదే బస్టాపులో రెండుసార్లు చైన్ స్నాచింగ్ జరగడం గమనార్హం.

పాములపై అవగాహన సదస్సు

సిటీబ్యూరో, జూలై 16(నమస్తే తెలంగాణ): ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సంస్థ ఆధ్వర్యంలో పాముతో నిర్వహించిన ఈ సదస్సులో టీఐఎఫ్‌ఆర్ పరిశోధకులు, సిబ్బంది పాల్గొన్నారు. పాముల సంచారంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వాటిని భయపెట్టినప్పుడు మాత్రమే ఆత్మరక్షణ కోసం దాడి చేసే అవకాశం ఉందన్నారు. పాముల రకాలు, విష ప్రభావం, చికిత్స విధానాలు, వాటిని సంరక్షణ, పాములు దాడి చేస్తే తప్పించుకునే విధానాలపై రీసెర్చ్ సెంటర్ సిబ్బందికి అవగాహన కల్పించారు.

కండక్టర్ అసభ్య ప్రవర్తన

ట్విట్టర్‌లో సీఎం, ఆర్టీసీ ఎండీకి బాధితురాలు ఫిర్యాదు

సిటీబ్యూరో, జూలై 16 (నమస్తే తెలంగాణ): బస్సులో ప్రయాణిస్తున్న ఒక మహిళపై ఆర్టీసీ కండక్టర్ అసభ్యంగా ప్రవర్తించాడంటూ బాధితురాలు ట్విట్టర్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేసింది. మెహిదీపట్నం నుంచి హిమాయత్‌నగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు రద్దీగా ఉన్నారు. అవకాశంగా తీసుకున్న కండక్టర్ అసభ్యంగా ప్రవర్తించాడని పేర్కొంది. ఏ ఒక్క మహిళ కూడా ఇలాంటి విషయంలో సైలెంట్‌గా ఉండొద్దంటూ ఆమె సూచించింది. దీనిపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. జరిగిన ఘటనపై సారీ చెబుతూ.. ఈ విషయంపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, బాధితురాలు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-325763-All

PLOT FOR SALE

★వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★450 Acres Golf Resort Sandalwood Farm Plots. Just Pay 2 Lacks only, Balance is Equal Installments. Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

PLOT FOR SALE

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

FLAT FOR SALE

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

★Musaramabagh Shalivahana Nagar, Near HDFC Bank 2BHK Flats (5) & Pent House 3BHK for Sale Rs. 4.50 Cr. Total. Negotible, No Brokers. Ph: 9182980665. NT-339530

HOUSE FOR SALE

★146 Sq.yards 2BHK proposed Independent House 61 Lakhs only, 70% Bank Loan available. This price 3 Days. 7993545328. NT-327699

WANTED

★దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. NT-14262

★Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

CHANGE OF NAME

★I, MRUDHULA REDDY, KOURU, W/o. Kishanreddy Kouru, R/o. Flat No. 406, B Block, Amrutha Grand, Manikonda, Hyderabad-500 089 have Changed My Name to MRUDHULA MUDIGANTI for all purposes. NT-11469

★I, GURAJADA SIVA KAMA SUNDARI, D/o. Manchala Satya Kusuma Savithri, R/o. H.No. Flat No. 601, Plot No. 89, 90, Sri Dattatreya Residency, Sarathi Nagar-5, Near Vijetha Theatre, Mothi Nagar, Hyderabad-500 018, shall henceforth be known as RAMARAJU SIVA KAMA SUNDARI. NT-1103

★I, PADARTHI VENKATESWARLU, Changed My Minor Son Name from PADARTHI SIVA NAGA RAJA SAI BALAJI GAGAN to PADARTHI GAGAN vide affidavit Dated 30-05-2024, sworn before Notary S.John Gajapathi Rao, Miyapur. NT-326161

★I, PADARTHI VENKATESWARLU, Changed My Minor Son Name from PADARTHI SIVA NAGA RAJA SAI BALAJI SAATHVIK to PADARTHI SAATHVIK vide affidavit Dated 30-05-2024, sworn before Notary S.John Gajapathi Rao, Miyapur. NT-326161

★I, SAMA ARCHANA REDDY, W/o. Sama Balwanth Reddy, R/o. H.No. 17-1-382/N/46 & 47/301, CNR Sarwadhari Residency, Nagarjuna Colony, Champapet, Ranga Reddy District, before My Marriage My Name was Recorded in S.S.C. Certificate vide Hall Ticket No. 0069636 as ANDALU, D/o. Janga Reddy, after Marriage My Name is Changed as "SAMA ARCHANA REDDY, W/o. Sama Balwanth Reddy" for all purposes. NT-326160

★I, SANTOSH KUMAR PULUGURTI, Son of Late P Santa Rao, Residing at Flat No. 1902, Block 2, KKRS SMR Vinay Fountainhead, Calvary Temple, Hydernagar, Miyapur, Medchal-Malkajgiri, Telangana-500 049 have Changed the Name of My Minor Son PULUGURTI PRANAV BHASVITH SAI RAM, Aged 14 years and he shall hereafter be known as PRANAV PULUGURTI. NT-326265

★I, hitherto known as AMPAYRAYANI GOWRI VISWANATH alias A GOWRI VISWANATH, Son of Ampayrayani Sai Prabhu, Residing at 4-9-51/A, Pragathi Nagar Colony, Hayathnagar, K.V. Ranga Reddy, Telangana-501 505 have Changed My Name and shall hereafter be known as AMPERAYANI GOWRI VISWANATH. NT-326266

CHANGE OF NAME

★I, hitherto known as HARSH AGARWAL, Son of Ramesh Kumar Agarwal, Residing at 1-2-19 and 20, Flat No. 103, Emerald Park Apts., Gaganmahal Road, Domalguda, Himayathnagar, Hyderabad, Telangana-500 029 have Changed My Name and shall hereafter be known as HARSSH AGARWAAL. NT-326264

★I, SANGEETA, W/o. Sanjay Mahagaonkar Changed My Name as SHAILAJA P YELSANGIKAR, W/o. Sanjay Mahagaonkar, H.No. 14-24/65/138, Ameenpur, Beeramguda-502 032. NT-333845

★I, TALLURI VENKATA BANGARU PRASAD CHOWDARY, Son of Talluri Venkata Krishna Prasad Chowdary, Residing at Prasad Buildings, Bank Street, Prasad Mills, Balayapalli, Balayapalle, Nellore, Andhra Pradesh-524 404 have Changed the Name of My Minor Daughter TALLURI THULJA BHAVANI ADITI, Aged 15 years and she shall hereafter be known as TALLURI ADITI. NT-326263

LOST

★I, D.SHYLENDER, S/o. D.Rajalingam, R/o. Plot No. 4 and 5, Spring Field Colony, Jeedimetla (V), Quthbullapur (M), Medchal Dist. Lost My Original Agreement of Sale cum GPA Document No. 10026/2006, Registered at SRO Medchal, while shifting Office from My house to Kompally. If any body find, please Call Ph: 9395556789, they will be rewarded. NT-326160

★I, DUDI SAILAJA, D/o. Doraswamy, R/o. Plot No. 49, Matrusri Nagar, Chandanagar, Miyapur, Hyderabad. I Lost My Original Sale Deed Document No. 8539 of 1980 while shifting My Residence from Ameerpet to Miyapur on 05-06-2024. If found, Ph: 9573424211. NT-1105

★My Original Sale Deed bearing Doc. 731 of 1971, Dated 09th June, 1971, Registered at SRO Secunderabad pertaining to My property bearing H.No. 12-10-365/8, Sitafalmandi, Secunderabad has been Lost/misplaced and not traceable. If found, please Contact: Sd/- A.S.Padma, W/o. A.S.Srinivasan, H.No. 12-10-587/66/A, Sitafalmandi, Secunderabad-500 061, Mobile: 9949651167. NT-15773

★I, SHYAM KUMAR, S/o. Bhuneshwar Prasad, R/o. Flat No. 402, Traybank Height, Botanical Gardens, Kondapur, Serilingampally Mandal, R.R. Dist.-500 084, Lost My Passport No. M1548505, while travelling from Sriram Nagar Colony to Botanical Gardens, Kondapur on 11th July, 2024 around 02.00 PM. If anyone found, please Contact: 7032806499. NT-325760

★I, MARASALA MADHU, S/o. Marasala Venkatesham, R/o. Plot No. 17, Door No. 53, Rajarajeshwari Colony, Hayathnagar, Rangareddy District, TG-501 505. Lost My Passport at Hayathnagar, Hyderabad on Date: 21-06-2024. Passport Number: W9723501. If found, please Call: 9603992103. NT-PB

★I, CHALASANI DHANUSH, S/o. Visweswara Rao Chalasani, R/o. Villa No. 239, Indu Fortune Fields, Medows, 13th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad-500 085, TS. I have Lost My Passport B.No. Z6833530, while shifting the house Mythrinagar to Indu Fortune Fields on 01/04/2024. If found, please Contact: 9949722727. NT-38

★I, N.T. SARASWATHAMMA, W/o. N.T. Ramalingareddy, Aged about 75 years, Resident of Flat No. A1301, Fortune Towers, Madhapur, Hyderabad, T.S.-500 081, have Lost on 15-07-2024 Near D-Mart, Madhapur Police Station, Madhapur, Hyderabad-500 081, Sale Deed Document No. 2229/2001, Dt. 21-05-2001, Ranga Reddy District, SRO Shamshabad. If any person found, please Contact: 9848679299. NT-1956

★I, GANJI SRINIVAS, S/o. Late Ganji Pandu, R/o. 13-18-112, Flat No. F1, Sai Land Mark Kamala Aparts., Kamala Nagar, Road No. 05, Chaitanyapuri, Ranga Reddy Dist.-500 060, TS have Lost Original Passport bearing No. S9231720, while travelling from L.B.Nagar to Chaitanyapuri on 15-07-2024. If anybody found, please Contact: 9866670555. NT-326034

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

9182777202 | 9182777126 | 9182777805 | 9182777806 | 9182777204 | E.C.I.L.: 9182777125 | 9182777209 | 9182777205